సాహిత్య అంశాలపై
అవగాహన పెంచుకోవాలి

మాట్లాడుతున్న డీఈవో అశోక్

సుభాష్‌నగర్, డిసెంబర్ 10: మాతృభాష పఠనం, సాహిత్య అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, దీంతో వారి ఇలో సృజనాత్మకత, ఏకాగ్రత భాషానైపుణ్యం అలవడుతాయని జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ అన్నారు. నగరంలోని బాల్‌భవన్‌లో ఇందూరు జిల్లా బాల సాహిత్య వేదిక ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కవితా పోటీలు, కథ, కవిత వర్క్‌షాప్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాహిత్యం, అవధానం, కథా, కవిత, నాటిక, నాటకం తెలుగుభాషకు ఆభరణాలని కొనియాడారు. సాహిత్య నైపుణ్యాన్ని పెంపొందించడానికి వర్క్‌షాప్ ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులను అభినందించారు. సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాసర్ల నరేశ్‌రావు, ప్రముఖ బాల సాహిత్యవేత్త డాక్టర్ వి.ఆర్.శర్మ, ప్రముఖ కవి టి.మహేశ్‌బాబు, వేదిక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ శర్మ, చింతల శ్రీనివాస్ గుప్తా, గెంట్యాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి కవితాపోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

నిజాయితీ చాటుకున్న పోలీసులు

సరుకుల సంచి అందజేస్తున్న పోలీసు అధికారులు

వినాయక్‌నగర్, డిసెంబర్ 10: నగరంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుళ్లు.. తమకు దొరికిన బ్యాగును బాధితుడికి అప్పగించి నిజాయితీ చాటారు. ట్రాఫిక్ సీఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 7వ తేదీన సరుకులు తీసుకొని బైక్‌పై వెళ్తున్న వ్యక్తి కోర్టు చౌరస్తాలో దాన్ని పడేసుకున్నాడు. అతడు గమనించకుండా వెళ్లిపోయాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుళ్లు స్వప్న, శేఖర్‌బాబు గమనించి.. సరుకుల బిల్లుపై ఉన్న బాధితుడి అడ్రస్ తెలుసుకున్నారు. సరుకుల సంచిని సీఐ ప్రసాద్ బాధితుడికి మంగళవారం అందజేశారు. నిజాయితీని చాటిన వారిని సీఐ ప్రసాద్‌తోపాటు ఆర్ఎస్సై కోటేశ్వర్‌రావు అభినందించారు.

ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు తెలియజేయాలి

రాజకీయ పార్టీల నేతలతో అదనపు కలెక్టర్ అంకిత్

నాయకులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అంకిత్

కంఠేశ్వర్, డిసెంబర్ 10: ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే ఈనెల 12లోగా తెలియజేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ రాజకీయ పార్టీలను కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈనెల 7వ తేదీన అన్ని గ్రామపంచాతీల్లో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. జిల్లాలో మొత్తం 545 గ్రామపంచాయతీలు, 5022 వార్డులుండగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 5053 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామన్నారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో 180 జీపీలు, 1766 వార్డులకు 1786 పోలింగ్ కేంద్రాలు, బోధన్ డివిజన్ పరిధిలో 152 జీపీలు, 1354 వార్డులకు 1354 పోలింగ్ కేంద్రాలు, నిజామాబాద్ డివిజన్ పరిధిలో 213 జీపీలు, 1902 వార్డులకు 1913 పోలింగ్ కేంద్రాలను ముసాయిదా జాబితాలో పొందుపర్చినట్లు తెలిపారు. మండలాల్లో 12వ తేదీన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవోలు నిర్వహించే సమావేశంలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తారని చెప్పారు. అభ్యంతరాలను 13న పరిష్కరించి, కలెక్టర్ ఆమోదం అనంతరం 17వ తేదీన గ్రామపంచాయతీల్లో ప్రకటిస్తామని వివరించారు. సమావేశంలో ఇన్‌చార్జి డీపీవో శ్రీనివాస్, ఆర్డీవో రాజాగౌడ్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మానవ హక్కుల ఉల్లంఘన జరుగకుండా కఠిన చట్టాలు తీసుకురావాలి

మాట్లాడుతున్న డాక్టర్ యెల్లోసా జట్లింగ్

డిచ్‌పల్లి, డిసెంబర్ 10: టీయూ ఎన్ఎస్ఎస్-1,4 యూనిట్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ యెల్లోసా జెట్లింగ్ హాజరై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్నదని, ప్రజాస్వామ్య దేశాల్లో కూడా జాతి, మత, లింగ వివక్ష అధికంగా ఉండడం విచారకరమని తెలిపారు. మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా కఠిన చట్టాలు తీసుకరావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ ఆరతి, లా కాలేజీ ప్రిన్సిపాల్ ప్రసన్నరాణి, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కె.రవీందర్‌రెడ్డి, ఆఫీసర్లు డాక్టర్ స్వప్న, డాక్టర్ స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశోధనలపై దృష్టి సారించాలి

డిచ్‌పల్లి, డిసెంబర్ 10: విద్యార్థులు చదువుతోపాటు పరిశోధనలపై దృష్టి సారించాలని రిటైర్డ్ లెక్చరర్ ఏ.భుజంగం సూచించారు. టీయూలో కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆరతి అధ్యక్షతన మంగళవారం పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భుజంగం మాట్లాడుతూ.. సమయాన్ని సద్వినియోగం చేసుకున్న వారే విజేతలుగా నిలబడుతారని తెలిపారు. విద్యార్థులు ఒత్తిడికి దూరంగా ఉండాలని, మానసికంగా, శారీరకంగా ఉల్లాసంగా ఉండాలని సూచించారు. ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్, యూజీసీ డైరెక్టర్ ఆచార్య ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఆచార్య రవీందర్‌రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్టాండ్ నిర్మించాలని ధర్నా

ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

పోతంగల్, డిసెంబర్ 10: మండల కేంద్రంలోని బస్టాండ్ శిథిలావస్థకు చేరుకున్నదని, కొత్త బస్టాండ్ నిర్మించాలని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించి, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ స్థలం కబ్జాకు గురైందని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరారు.

పాఠశాల తనిఖీ

హాజరుపట్టికను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ మహతో

పోతంగల్, డిసెంబర్ 10: మండలంలోని తిర్మలాపూర్ క్యాంప్ పాఠశాలను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో మంగళవారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ అనిత, ఉపాధ్యాయులు ప్రశాంత్, కిరణ్‌బాబు, ఝాన్సీ, శ్యామల తదితరులు ఉన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

వినాయక్‌నగర్, డిసెంబర్ 10: నిజామాబాద్‌లో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు మంగళవారం రాత్రి పట్టుకున్నారు. సోహెల్ అనే యువకుడు ఆటోలో రేషన్ బియ్యం తరలిస్తున్నాడనే పక్కా సమాచారం మేరకు ఆరో టౌన్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. మూడున్నర టన్నుల బియ్యం సీజ్ చేసి, నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

జాతీయస్థాయి పోటీలకు నిత్యశ్రీ

నిత్యశ్రీని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జక్రాన్‌పల్లి, డిసెంబర్ 10: జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని తొర్లికొండ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థిని నిత్యశ్రీ ఎంపికైనట్లు పీఈటీ గంగామోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 5 నుంచి 9 వరకు మహారాష్ట్రలోని జల్‌గావ్‌లో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు. ఆమెను ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా దత్తకోటి మహాయజ్ఞం

సారంగాపూర్, డిసెంబర్ 10: మండలంలోని మల్లారం గ్రామ శివారులో ఉన్న శ్రీదత్త నిర్మల ఆశ్రమాలయంలో దత్త జయంతి వేడుకలు కొనసాగుతున్నాయి. రెండో రోజు మంగళవారం భక్తుల సమక్షంలో దత్త కోటి మహాయజ్ఞాన్ని వేదపండితులు శ్రీకాంత్‌శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. వివిధ పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆశ్రమాలయ వ్యవస్థాపకుడు సాంబయ్య శాస్త్రి, భక్తులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

సిరికొండ, డిసెంబర్ 10: అడవిలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై పాకాల, జిందాల తండా గ్రామాల్లో ప్రజలకు అటవీశాఖ అధికారులు మంగళవారం అవగాహన కల్పించారు. అడవికి నిప్పు పెట్టడంతో వన్యప్రాణులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. చెట్లకు తీవ్ర నష్టం కలుగుతుందని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఆర్వో గంగారాం, సెక్షన్ అధికారి సాయికిరణ్, బీట్ అధికారి సతీశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన ఇండ్ల పరిశీలన

ధర్పల్లి, డిసెంబర్ 10: మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరిన ఇండ్లను ఎంపీడీవో బాలకృష్ణ, పీఆర్ ఏఈ బాలాజీ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీఈవో మాట్లాడుతూ.. శిథిలావస్థకు చేరిన భవనాలు కూలి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వాటిని తొలగించనున్నట్లు తెలిపారు. గాంధారిలోని గాంధీచౌక్ వద్ద శిథిలావస్థకు చేరిన భవనాన్ని త్వరలోనే కూల్చివేస్తామని పీఆర్ ఏఈ తెలిపారు.

గంజాయి విక్రేతపై కేసు నమోదు

వినాయక్‌నగర్, డిసెంబర్ 10: నిజామాబాద్ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో సోమవారం సాయంత్రం అనుమానాస్పదంగా తిరుగుతున్న మోపాల్ మండలం శ్రీరానగర్ తండాకు చెందిన బామన్‌జైల్‌సింగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. అతడి బ్యాగులో 210గ్రాముల గంజాయి లభించింది. తాను ఇతరుల వద్ద గంజాయి కొనుగోలు చేసి, రైల్వేస్టేషన్‌లో విక్రయిస్తానని అతడు ఒప్పుకున్నట్లు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు. గంజాయి సీజ్ చేయడంతోపాటు కేసు నమోదు చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌హెచ్‌వో వివరించారు.

నారు మడుల్లో జింక్ లోపం లేకుండా చూసుకోవాలి

నారుమడి వద్ద సెల్ఫీ తీసుకుంటున్న జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్

సారంగాపూర్, డిసెంబర్ 10: నారు మడుల్లో జింక్ లోపం లేకుండా చూసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి వాజిద్‌హుస్సేన్ రైతులకు సూచించారు. నగర శివారులోని గూపన్‌పల్లిలో రైతులు పోసిన నారుమడులను ఆయన మంగళవారం పరిశీలించారు. జింక్ లోపం ఉంటే జింక్ సల్ఫేట్ రెండు గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో హీరాజాదవ్, సొసైటీ చైర్మన్ దాసరి శ్రీధర్, జ్ఞానేశ్వర్, రాకేశ్, వసంతలక్ష్మి, స్వాతిలత, రైతులు పాల్గొన్నారు.

అలరించిన ద్రౌపది స్వయంవరం హరి కథ

సుభాష్‌నగర్, డిసెంబర్ 10: జిల్లా కేంద్రానికి చెందిన ఎస్.చిరంజీవాచార్యులు హైదరాబాద్ నల్లకుంట శృంగేరి శంకర మఠంలో కొనసాగుతున్న 160వ ఆదిభట్ల నారాయణదాసు జయంతి మహోత్సవ వేడుకల్లో సోమవారం రాత్రి హరికథ గానం చేపట్టారని, ఆహుతులను ఆకట్టుకున్నదని తెలంగాణ గాయత్రి ధార్మిక సేవా సమితి అధ్యక్షుడు చంద్రశేఖర్ మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో శంకర్ నారాయణ, భక్తులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

నేడు గీతా జయంతి

సుభాష్‌నగర్, డిసెంబర్ 10: గీతా జయంతిని నేడు(బుధవారం) నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని శివాజీనగర్ గీతామందిరంలో ప్రత్యేక పూజలతో పాటు విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆర్మూర్‌రోడ్ మురళీకృష్ణ ఆలయంలో విశేష పూజలతో పాటు గీతాపారాయణం, భజన ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైల్వేస్టేషన్ రోడ్ అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలిలో గీతాయజ్ఞం పలు ధార్మిక కార్యక్రమాలను ఉంటాయని మండలి అధ్యక్షుడు ఎం.ఎస్ నర్సింహాచారి తెలిపారు.

ఇందూరు చిన్నారుల నృత్య ప్రదర్శన

ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులు

సుభాష్‌నగర్, డిసెంబర్ 10: జిల్లా కేంద్రానికి చెందిన డ్యాన్స్ అకాడమీ నాట్యగురువు పేరిణీ సతీశ్ శిష్య బృందం 20 మంది చిన్నారులు పలు పుణ్యక్షేత్రాల వేదికలపై నృత్య ప్రదర్శనలు ఇచ్చి ప్రశంసలు పొందినట్లు ఇందూరు యువత వ్యవస్థాపక అధ్యక్షుడు సాయిబాబు మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. అయోధ్య, వారణాసి, తిరుపతి తదితర పుణ్యక్షేత్రాల్లో త్యాగరాజ, అన్నమాచార్య కృతులు, గణపతి ప్రార్థనను ఆలపించి ప్రశంసలు పొందారని పేర్కొన్నారు.

వెంకటేశ్వర కాలనీలో కత్తిపోట్ల కలకలం
కానిస్టేబుల్‌తోపాటు ఏడుగురిపై కేసు నమోదు

నవీపేట, డిసెంబర్ 10: మండల కేంద్రంలోని స్టేషన్ ఏరియా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వెంకటేశ్వర కాలనీలో ఇరు వర్గాల మధ్య జరిగిన కత్తిపోట్ల ఘటన కలకలం రేపింది. ఎస్సై వినయ్ కథనం ప్రకారం.. స్టేషన్ ఏరియాకు చెందిన కానిస్టేబుల్ యాదగిరిగౌడ్‌కు, ఆయన భార్యకు మధ్య మనస్పర్థలు వచ్చాయి. కొన్ని నెలల నుంచి కానిస్టేబుల్ కుటుంబ సభ్యులతోపాటు నిజామాబాద్ మండలం సారంగాపూర్‌కు చెందిన భార్య కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. సోమవారం అర్ధరాత్రి ఇరు కుటుంబాలు పరస్పర కత్తులతో దాడులకు దిగాయి. యాదగిరిగౌడ్ బావ రమేశ్ కత్తితో యాదగిరిగౌడ్ కొడుకు అరవింద్‌పై దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఇరు వర్గాల మధ్య జరిగిన దాడుల్లో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఇరు వర్గాలకు చెందిన కానిస్టేబుల్ యాదగిరి, రమేశ్, గంగాధర్‌తోపాటు ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

గోదావరిలో దూకి గీత కార్మికుడి ఆత్మహత్య

నవీపేట, డిసెంబర్ 10: వివాహేతర సంబంధం కారణంగా ఓ గీత కార్మికుడు యంచ వద్ద గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై వినయ్ కథనం ప్రకారం.. మండలంలోని ఫకీరాబాద్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు కొండ సంతోష్‌గౌడ్(40) ఎనిమిది నెలల క్రితం ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయమై తరుచూ మానసికంగా బాధ పడుతూ ఉండేవాడు. ఆరు నెలల క్రితం సంతోష్‌గౌడ్ యంచ వద్ద గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు యత్నించగా యంచ గ్రామస్తులు అడ్డుకున్నారు. మంగళవారం ఫకీరాబాద్‌లోని తన సొంత కల్లు బట్టీలో పనిచేస్తున్న రాథోడ్ పరుశురామ్‌తో మాట్లాడాడు. కల్లు అమ్మిన డబ్బులను సరిగ్గా ఇంట్లో ఇవ్వు, తాను మూడు రోజుల తర్వాత తిరిగి వస్తానని చెప్పాడు. బైక్ తీసుకొని వెళ్తూ నీరడి దశరథ్ అనే వ్యక్తికి ఫోన్‌చేసి తాను గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పాడు. వెంటనే దశరథ్ సంతోష్‌గౌడ్‌ను వెంబడించినా ఫలితం లేకపోయింది. దశరథ్ వెళ్లేలోపు గోదావరి నదిలో దూకి సంతోష్‌గౌడ్ ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి ఇద్దరు కుమారులు, భార్య లావణ్య ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆశ వర్కర్ల ముందస్తు అరెస్ట్..

రుద్రూర్‌లో అరెస్టయిన ఆశ వర్కర్లు

శక్కర్‌నగర్/ ఎడపల్లి/ రుద్రూర్/ సిరికొండ, డిసెంబర్ 10: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌కు బయల్దేరిన ఆశ వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మంగళవారం పలువురు ఆశ వర్కర్లను అదుపులోకి తీసుకొని పోలీసుస్టేషన్లకు తరలించారు. హైదరాబాద్‌కు వెళ్లేందుకు బోధన్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న ఆశ వర్కర్లను బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ, పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎడపల్లి మండల కేంద్రంలో ఆశ వర్కర్లను పోలీసులు అరెస్టు చేశారు. రుద్రూర్‌లో ఆశ కార్యకర్తలను అరెస్టుచేయగా.. సీపీఎం వర్ని ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ వారికి సంఘీభావం తెలిపారు. ఆశ వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఆశ వర్కర్లు భూలక్ష్మి, నిర్మల, పుష్ప, లక్ష్మి, మహేశ్వరి, ఫర్జానా తదితరులు ఉన్నారు. హైదరాబాద్‌కు తరలివెళ్తారన్న సమాచారంతో ఆశ కార్యకర్తలను సిరికొండ పోలీసులు అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

సిరికొండలో ..

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

బోధన్‌లో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో

నమస్తేతెలంగాణ యంత్రాంగం, డిసెంబర్ 10: మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు జిల్లా వ్యాప్తంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను అధికారులు ప్రారంభించారు. ఈ పోటీలు ఈనెల 12వరకు కొనసాగనున్నాయి. అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో తదితర పోటీలు నిర్వహించనున్నారు.

రేషన్‌షాపు ఎదుట గ్రామస్తుల నిరసన

రేషన్ షాపు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

బోధన్ రూరల్, డిసెంబర్ 10: కొందరికి సన్నబియ్యం, మరికొందరికీ దొడ్డు బియ్యం ఇస్తున్నారంటూ మండలంలోని ఖండ్‌గామ్ రేషన్ షాపు ఎదుట మంగళవారం గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి నెలా కొందరికి సన్నం బియ్యం, మరికొందరికి దొడ్డు రకం బియ్యం ఇవ్వడం సరికాదన్నారు. అందరికీ ఒకే రకం బియ్యం పంపిణీ చేయాలన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

నవీపేటలో తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నవీపేట, డిసెంబర్ 10: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తహసీల్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో పేదలు ధర్నా చేశారు. సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రామేశ్‌బాబు మాట్లాడుతూ ప్రతి మహిళకూ రూ. 2500, కౌలు రైతులకు ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వాలని, ఆసరా పింఛన్లను పెంచాలని డిమాండ్ చేశారు. పార్టీ మండల కార్యదర్శి నాయక్‌వాడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్10: రైతులకు ఇచ్చిన హామీలను కేంద్రం ప్రభుత్వం అమలు చేయాలని ఏఐపీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించాలని, 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దేవారాం, ఆకుల గంగారాం, రాజన్న, గంగాధర్, కిషన్, రవి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **బాధితుడికి మొబైల్ ఫోన్ అప్పగింత-** మాక్లూర్, డిసెంబర్10: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తాటపూడి రాజేశ్‌కుమార్ తన మొబైల్‌ఫోన్‌ను అడవిమామిడిపల్లి గ్రామంలో 15రోజుల క్రితం పోగొట్టుకోగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుక్కొని బాధితునికి మంగళ వారం అప్ప గించినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మొబైల్ పోగొట్టుకున్న వారు ఫిర్యాదు చేస్తే సీఈఐర్ పోర్టల్ ద్వారా తిరిగి పొందవచ్చని ఎస్సై పేర్కొన్నారు.
- **రోగులకు పండ్ల పంపిణీ-** ఆర్మూర్‌టౌన్, డిసెంబర్10: ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు హనీఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో మంగళవారం రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడారు.
- **కోర్టుల ద్వారా రక్షణ పొందాలి-** రెంజల్,డిసెంబర్ 10: మనవ హక్కుల ఉల్లంఘన జరిగితే పౌరులు న్యాయ స్థానాలు, స్టేట్, నేష్నలల్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌లను ఆశ్రయించి రక్షణ పొందాలని సామాజిక కార్యకర్త పత్తి శ్రీకాంత్ సూచించారు. మంగళవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వీరన్నగుట్ట గ్రామంలో విలేకరులతో మాట్లాడారు.
- **సన్మానం-** ఆర్మూర్‌టౌన్, డిసెంబర్10: ఆర్మూర్ పట్టణ బంగారు, వెండి వర్తక సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వైద్య సంజయ్‌ను ఆర్మూర్ చార్టెడ్ అకౌంటెంట్ రాజశేఖర్ మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజ్ కుమార్, అర్గుల్ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.
- **ఆలయానికి విరాళం -** బోధన్ రూరల్, డిసెంబర్ 10: ఊట్‌పల్లి గ్రామంలోని శ్రీ రామ భక్త హనుమాన్ ఆలయంలో ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన కోసం గ్రామానికి చెందిన ఆలయ కమిటీ చైర్మన్ బోయి తిరుమల్లేశ్ రూ.లక్ష ఇరువై ఐదు వేల విరాళం అందజేశారు.
- **వేల్పూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా సాయన్న -** వేల్పూర్, డిసెంబర్ 10: మండల ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సమావేశం మంగళవారం ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో నిర్వహించారు. 2025-26కు నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా కుండ సాయన్న, ఉపాధ్యక్షుడిగా రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిని గౌరవ అధ్యక్షుడితో రాజేంద్రప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **ANUSHA W/o SATHVIK DHANPAL** R/o. 11-13-744 and 745/402 Shreya Residency, Road No3, Green Hills Colony, Kothapet, Near Victoria Memorial Metro station, VTC: Saroornagar, PO Saroornagar, Dist.K.V. Rangareddy, state: Telangana 500035 changed my name as **ANUSHA DHANPAL W/o SATHVIK DHANPAL**
NTZ-7035

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

WANTED

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిబిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పశుగణన వేగవంతం చేయాలి

ఎడపల్లి, డిసెంబర్ 10: మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్యశాలను మంగళవారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జగన్నాథచారి సందర్శించారు. బోధన్